50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No H. NL. 18 ఏడ్మ్రతి 50 పైసలు శుక్రవారం 24-10-1980

రామా స్టీల్స్:
(హోల్ సేల్ ఇనుప వ్యాపారులు)
ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద
నెల్లూరు-3 ఫోను : 2017
రెసి : 2027
అన్నిరకముల ఇనుపసామానులు
విక్రయించబడును.
మరియు మా అనుబంధ సంస్థ
సౌత్ ఈస్ట్ కోల్ కంపెనీ ద్వారా
రాక్షసి బొగ్గు (కోల్) కొరకు
మమ్ములను సంప్రదించండి

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 43

హల్లో!
మీరు పెండ్లి గుడ్డలు ఎక్కడకొనాలని
ఆలోచిస్తున్నారు?
నా పెండ్లికి ఈ రోజే
నెల్లూరి కావుసిరిలోని
విమల్ శిల్క్ హౌస్
లో కొన్నాను,
మీరు ఒక్కసారి ఆ షోరూంకు
వెళ్ళి చూడండి!
వారు అందమైన డిజైన్లు "విమల్"
మిల్లు నుండి ప్రత్యేకముగా పెళ్ళిళ్ళ
కొరకే తెప్పించియున్నారు.

## కొల్ల బోయిందా?

ఏదోపేరి కొల్లబోతే వరుగెత్తారంటారే, మంత్రిత్వంకోసం ఎగబడుతున్న వారిస్థితి కూడాఆవిధంగానేవుంది. మంత్రిత్వంకొరకు తంటాలు పడుతున్నవారు జిల్లాకు ఆయిదారు మందికంటే తక్కువ వున్నట్లులేదు. వీరి అవస్థ ఆరాటం తపన తపన్నుచూస్తే విజంగా జాలి వేస్తుంది.

పూర్వం మంత్రిత్వానికి అవసరమైన అర్హతల్లో, ఎంతమంది శాసనసభ్యుల బలం వున్నదనేది ఒక ముఖ్యాంశంగా వుండేది. ఇప్పుడట్లాకాదు; మంత్రిత్వానికి సిఫారసు చేసేవారు ఎందరు అనేదే ప్రధానం. మంత్రిత్వానికి ఇప్పుడు చదువు సంధ్యలు, సమర్థత, యోగ్యత, సేవా త్యాగం అవసరంలేదు; వాటిని పరిగణనకు తీసుకొనేవారుకూడాలేరు. మంత్రివర్గ విస్తారంలో పడుతుంది, ప్రధానంగం వారి సిఫారసే ముఖ్యం. అవదలోవున్నవారు

> మా రాజకీయ
> పరిశీలకుడు

ఏ రాతికైనా మొక్కుతా రంటా రే, మంత్రిత్వ ఆశ ఉన్నవారి దురవస్థకూడా ఆ విధంగానేవుంది. ముఖ్యమంత్రి అంజయ్యకు, పి. వి. కె, శివశంకర్ కు, మళ్ళీ మాట్లాడితే ఇందిరాగాంధీకి ముఖ్యులను కునే అందేరితరులకు, ఇంకా మాట్లాడితే ధీరేంద్ర బ్రహ్మచారిపరకుకూడా సిఫారసు చేయగలవారికోసం అన్వేషణ జరుగుతున్నది. సదా అంజయ్య చూపుల్లో వుండ డానికి ప్రయత్నిస్తున్నవారు ఆయన ఎక్కడకుపోతే అక్కడకు పోతున్నారు; ఆయన ఢిల్లీకి ఎప్పుడు విమానం ఎక్కరాదా అని టికెట్ బుక్ చేసుకోడానికి వేయి కళ్ళతో గమనిస్తున్నారు; డబ్బును మంచి నీళ్ళుగా ఖర్చుపెడుతున్నారు. అబ్బబ్బా! ఆ దృశ్యాలు హైదరాబాదులోవుండి చూడ వలసిందేకాని, పత్రికలో వారి బాధలు వివరించలేము!

—కొరవ 7 వ పేజీలో

## నెల్లూరుమంత్రిత్వం ? ? ? ?

నెల్లూరు మంత్రిత్వం పెద్ద ప్రశ్నార్థకంగానే వుంది. ఎవరు ఏమి అవేది వూహకు అందడంలేదు.

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, గ్రిద్దలూరు సుందరరామయ్య, ఆనం సంజీవరెడ్డి రంగంలో వున్న వలుగురు అభ్యర్థులు వీరు. వీరిలో ఎవరికి అవకాశాలెక్కువ అంటే చెప్పలేని స్థితిలోవుంది; అందరూ నమ్మకంలో వున్నారు.

మాజీరెవిన్యూమంత్రి శ్రీ జనార్దనరెడ్డి ఢిల్లీలోనే వున్నారు. ఆయన తన ప్రయత్నం మానలేదని హైదరాబాదుకోని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఆయన అనుయాయులు ఆ కాలావాన్ని

> మా రాజకీయ
> పరిశీలకుడు

వ్యక్తం చేస్తున్నారట. మార్పు వున్నట్లు మాకు తెలియడంలేదు.

మంత్రిత్వాలకు సంబంధించి జోస్యం చెప్పడంకాని, వూహాగానాలు చేయడంకాని

—కొరవ 7 పేజీలో

## విఘ్నేశ్వర పిక్చర్స్



ట్రంకురోడ్డు (వినాయక సినిమా ఎదుట) నెల్లూరు ఫోను : 631 పి. పి.

24-10-80 తేది శుక్రవారం ఉదయం 9-00 నుండి 10-00 గంటల లోగా
ప్రారంభోత్సవం జరుపుకుంటున్న శుభ సమయంలో
నెల్లూరు జిల్లా సినీ ప్రదర్శక మహాశయులకు, సినీ ప్రేక్షక లోకానికి
మా శుభాభినందనలు

డి. రాధాకృష్ణారెడ్డి, యన్. సూర్యనారాయణ,

### మా రాబోవు చిత్రాలు

దేవి ఫిలిం ప్రొడక్షన్ నెం 3 (కలర్)
ఎన్. టి. రామారావు, చిరంజీవి, రతి,
దర్శకత్వం : కె. రాఘవేంద్రరావు

అన్నపూర్ణా స్టూడియోస్
ప్రేమాభిషేకం (కలర్)
నాగేశ్వరరావు, శ్రీదేవి, మురళీమోహన్, జయసుధ

పద్మ ఇంటర్నేషనల్
ఓ అమ్మ కథ (కలర్)
నూతన్ ప్రసాద్ ద్విపాత్రాభినయం, శారద.

శ్రీ ఉమా భాస్కర ఫిలిమ్స్
పల్లెటూరి బుల్లెబ్బాయి (కలర్)

### ప్రదర్శనకు సిద్ధంగా ఉన్న చిత్రాలు

అన్నపూర్ణా స్టూడియోస్
పిల్ల జమీందార్ (కలర్)
నాగేశ్వరరావు ద్విపాత్రాభినయం, జయసుధ, దీప.

జె. వి. ప్రొడక్షన్స్
పసుపు-పారాణి (కలర్)
మురళీమోహన్, సుజాత, నూతన్ ప్రసాద్.

రామ్ అండ్ శ్యామ్ క్రియేషన్స్
రామాయణంలో పిడకలవేట (కలర్)
మురళీమోహన్, దీప, నూతన్ ప్రసాద్, సావిత్రి.

బిన్నీ ఇంటర్నేషనల్
అందాల రాశి (కలర్)
రతి, రాజకుమార్.

ఇస్లాం మతంలోని పెడధోరణులను తొలగించడానికి ప్రారంభమైన వాహబీ ఉద్యమం గత శతాబ్దంలో బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా ప్రబలమైన సాయుధ పోరాటమైంది!

# నెల్లూరు జిల్లాలో వాహబీ ఉద్యమం

పందొమ్మిదవ శతాబ్దంలో బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలలో వాహబీ ఉద్యమం ప్రబలమైనది. అది సాయుధ పోరాటం. ఆంధ్రదేశ చరిత్రలోని వివిధ ఘట్టాలలో ప్రసిద్ధిచెందిన ఉదయగిరికి ఈ ఉద్యమానికి సంబంధం వుంది.

వాహబీ ఉద్యమం అరేబియా దేశంలో మొదలైంది. మహమ్మద్-బిన్-అబ్దుల్ వాహబ్ (1703-1792) ఈ ఉద్యమాన్ని ప్రారంభించాడు. ఇస్లాం మతంలో ప్రవేశించిన పెడధోరణులను తొలగించి మూలాచారాలను రూపుమాపి ఆ మతానికి ప్రాచీన పవిత్రతను తిరిగి ప్రతిష్ఠ చేయడం అతని ముఖ్యోద్దేశం. ఆ సంస్కరణలు స్థానిక ప్రభువులకు గిట్టలేదు. అతణ్ణి దేశంనుంచి బహిష్కరించారు. పొరుగు రాజ్యంలోని అమీర్ మహమ్మద్-బిన్-సాద్ అనే ప్రముఖుడిని ఆశ్రయించి వాహబ్ తన ఉద్యమాన్ని కొనసాగించాడు. సాద్ తర్వాత అతని కుమారుడు అబ్దుల్ అజీజ్ అధికారంలోకి వచ్చాడు. అరేబియాలోని పలు ప్రాంతాలను జయించాడు. వాహబీ ఉద్యమాన్ని విస్తరింపజేశాడు. మక్కా, మదీనాలను ఆక్రమించుకున్నాడు. అరబ్ రాజ్య విస్తరణ టర్కీ దేశీయులకు కంపరం పుట్టించింది. మనదేశంలోని బ్రిటిష్ ప్రభువులకు కూడా కన్నుకుట్టింది. 1809 లో కెప్టెన్ సెయిన్ రైట్ కర్నల్ (తర్వాత జనరల్). సర్ లైనల్ స్మిత్ అనే సైనికోద్యోగుల ఆధిపత్యంలో నౌకాదళాన్ని బొంబాయినుండి బ్రిటిష్‌వారు పంపించారు. మస్కట్ ఇమామ్‌తో కలిసి బ్రిటిష్‌వారు అరేబియాలోని వాహబీ ఉద్యమాన్ని అణచివేశారు.

ఆరుద్ర

బ్రిటిష్‌వారిదృష్టిలో వాహబీ ఉద్యమం ఒక విద్రోహకరమైన పితూరీ. వాహబీలను కుట్రదారులుగా, తిరుగుబాటుదారులుగా చిత్రించారు.

మనదేశంలోకూడా ఇస్లాం మతంలో ప్రవక్త చెప్పని ఆచారాలు ప్రవేశించాయి.

—కొరవ 11వ పేజీలో




మొదటి బిడ్డకు అన్ని ఆప్యాయతలూ చూపండి

మొదటి బిడ్డకూ, రెండవ బిడ్డకూ మూడేండ్ల అంతరం ఉంచండి. శారీరక, మానసిక వికాసానికి శిశువుకు మొదటి మూడేండ్లు చాల ముఖ్యం. మీ ప్రేమ, ఆప్యాయతలతో శిశువు పుష్టికావాలి. మరో శిశువు కలిగితే మొదటి శిశువుకు మూడేండ్లు నిండేవరకు మీ శ్రద్ధా సక్తులుపూర్తిగా చూపలేరు. పిల్లలమధ్య ఎడం ఉంచేందుకు మామూలుగా వాడే సాధనాలు:

నిరోధ్, మాత్రలు లేదా లూప్

ఇంకావివరాలకు అతి దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించండి.

మీ మొదటి శిశువుకు మూడేండ్లు తదేక శ్రద్ధచూపండి.

davp/80/184


మతకలహాలకు మూలకారణాలేమిటి?

# ఆడపిల్ల జడ- ఆర్థిక అసమానత్వం- మానవత్వలోపం...?

విజయదశమి, బక్రీద్ పండుగలు ప్రక్క-ప్రక్కనే రావడం అరుదట. ఈ సారి అట్లావచ్చాయి. 19 తేది విజయదశమి, 20 తేది బక్రీద్. ఇది కేవలం కాకతాళీయమే అయినా, ప్రస్తుత దేశ పరిస్థితులనుబట్టి దీనికి ప్రాధాన్యం లభించింది; దీన్ని హిందూ ముస్లిం సమ్మేళనంగా, జాతీయసమైక్యతాచిహ్నంగా దేశమంతటా జరుపుతున్నారు.

దేశమంతటా జరుపుతున్నారు గనుక మనమూ ఉత్సాహంగా జరుపుతున్నాము. మాజీ మునిసిపల్ వైస్‌ఛేర్మన్ హాజీ మహమద్ హైదర్ తదితర ముస్లిం ముఖ్యులు శ్రద్ధవహించి, 20 తేది సాయంకాలం బారకాసులోని అంజుమాన్ మందిరంలో చిన్న సభఏర్పాటుచేశారు.

ఐతే యిందులో ముస్లిములు కనబరచిన ఉత్సాహం హిందువులలో కనబడక పోవడం గమనించదగిన విశేషం. సభను నిర్వహించిందీ ముస్లిములే; ఎక్కువగా హాజరైందీ ముస్లిములే. హిందువులు మచ్చుకుమాత్రమే- అన్నట్టు పాల్గొన్నారు. వారైనా సనాతన ఆచారాల పరిరక్షణా కంకణబద్ధులైన హిందువులా అంటే, కాదు. అటువంటివారు ఒక్కరైనా రాలేదు.

ఇంతకూ చెప్పొచ్చే దేమంటే, అది హిందూ ముస్లిమ్ సమ్మేళనమనిపించలేదు; ముస్లిముల పండుగ సందర్భంగా హిందువుల నాహ్వానించిన సభగా జరిగింది. సభకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు. తమాషా ఏమిటంటే, సభలో ముస్లిములు ఎక్కువ, హిందువులు తక్కువ అయినా, ఉపన్యాసకుల్లో హిందువులు ఎక్కువ, ముస్లిములు తక్కువ. ఇంకొక విశేషం- ఎవ్వరూ విజయదశమి గూర్చి చెప్పలేదు; బక్రీద్ ప్రాముఖ్యాన్ని గూర్చే ముచ్చటించారు.

సభలో అనుకోకుండా కొన్ని మౌలికమైన విషయాలు ప్రస్తావనకువచ్చి, వాటి మీద స్పష్టాస్పష్టంగానైనా మంచి

## సభలు- సమావేశాలు

చర్చ జరిగింది. మార్క్సిస్టు నాయకులు శ్రీ జక్కా వెంకయ్య దేశంలో తలెత్తే మతకలహాలకుకారణాలు సమాజపునాదులలోనే వున్నాయన్నారు. ఆర్థిక అసమానతలవల్ల మతకలహాలేర్పడుతున్నాయి; వీటిని పోగొట్టినరోజున దేశంలో మతాలమధ్య తగాదాలు పోతాయని అన్నారు. "ముస్లిములు మసీదులో 'నఅమీర్‌కా, నగరీబ్‌కా' అంటారు. అది ఒక్క మసీదులోనేకాదు; సమాజంలో మొత్తమ్మీద పేద ధనికులనే తేడా వుండకూడదని మేము కోరుతున్నామ"న్నారు వెంకయ్య.

దాదాపు ఇదే అభిప్రాయం వెలి

—కొరవ 8 పేజీలో


ఖాళీస్థలము, కొట్లు అమ్మకము

నెల్లూరు, న్యూటాకీస్ ఎదుట, 93 సుబేదారుపేట రోడ్డులో ఉండు 10 అంకణముల స్థలము, కొట్లుఅమ్మబడును. మంచి వ్యాపారస్థలం.

— సంప్రదించండి —

డా. కర్రా శ్రీనివాసరావు, L. I. M.

18/38, బాలాజీనగర్ - నెల్లూరు-2




సాయిఫర్నీచర్స్

14/403, ట్రంకురోడ్డు, నెల్లూరు-524 001

# చిత్ర నిర్మాతలకు బ్యాంకు రుణాలిస్తారట!

భారతదేశ చలనచిత్ర నిర్మాతలకు ఒక చల్లని కబురు। సంవత్సరాంతరబరిగా సాగుతున్న విజ్ఞాపనంకు ఒక ఆలకింపు। చలనచిత్ర నిర్మాణానికి జాతీయం చేయ బడిన బ్యాంకులు రుణసహాయం చేయడానికి వీలుగా కేంద్రం ఒకనిర్ణయం తీసుకో బోతుందని ఇటీవల ఢిల్లీలో కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ సా ఠే ప్రకటించారు. అంటే కేంద్ర ప్రభుత్వం చలనచిత్ర రంగాన్ని 'పరిశ్రమ'గా గుర్తించనున్నదనే భావించవచ్చు।

జాతీయబ్యాంకులనుంచి రుణసహాయం పొందడానికి ఒక సినిమా నిర్మాతకి కావలసిన కనీస అర్హతలేమిటి? రుణం తిరిగి చెల్లించే పద్ధతులేమిటి? హామీ విషయం

## 'పాదుషా'

ఏమిటి? ఈ వివరాలన్నీ ఆలోచించవలసి వుంది. ఫిలిం ఫైనాన్సు కార్పొరేషన్ వారిచ్చిన రుణాలు వసూలుకాక ఇప్పటికీ కొన్నికోట్ల రూపాయలు అలా 'ఫిలిమ్ క్యాన్సు'లో పడివున్న విషయం ప్రభుత్వానికి తెలియందికాదు: ఇప్పుడు కేవలం వ్యాపారచిత్రాలు నిర్మించేవారికే రుణాలు మంజూరుచేస్తారా? అంటే- ఖూన్‌పసీనా, లూట్‌మార్, షోలే వంటి ప్రభుత్వాలను విరసనకి గురైన చిత్రాలనే ప్రభుత్వం మహాకపేరుతో ప్రోత్సహిస్తుందా? ఇప్పుడొస్తున్న సినిమాల ధోరణి చూస్తున్న వారికి, ఇటువంటి భయాలు కలగడంలో అసహజమేమీలేదు. అలాగని చలనచిత్ర నిర్మాణానికి జాతీయ బ్యాంకుల రుణ సహాయ పథకాన్ని తిరస్కరించడంలేదు మేము. నిర్మాతలను ఎన్నుకోడానికి సక్రమైన పద్ధతిలో- దేశంలోని అన్నిభాషల లోని మేధావులతో, రచయితలతో ఒక సంఘాన్నివేసి, ఆయానిర్మాతల దరఖాస్తు లభిసిని, లభిసేతాన్ని బేరీజువేసి రుణాలు మంజూరుచేసే 'పద్ధతి'ని కేంద్రం అనుసరించగలదని ఆశిస్తున్నాము.

ఇంకొకప్రశ్న। చలనచిత్ర పరిశ్రమని కేంద్రప్రభుత్వం పరిశ్రమగా గుర్తించదలిస్తే మరి భారత చలనచిత్ర రంగంలోని కార్మికుల మాటేమిటి? పారిశ్రామిక కార్మికులుగా చట్టప్రకారం వారికి లభించవలసిన సదుపాయాలు, ఆర్థికప్రయోజనాలు లభిస్తాయనే ఆశించవచ్చునా? చిత్రపరిశ్రమని పరిశ్రమగా గుర్తించాలని పట్టుపట్టిన బోరాడిన నిర్మాతలు, సినిమా కార్మికులను- లైట్‌బాయ్సు, కెమెరా అసిస్టెంట్సు, మేకప్ మెనువారు, సెట్ మేకర్సు, ఇతర సాంకేతిక నిపుణులు, వారి సహాయకులు- పరిశ్రమలో పనిచేస్తున్నవారిగా గుర్తించి, ఆదరిస్తుందా? అఖిలభారత సినిమా కార్మికుల సమాఖ్య ఈ సమస్యమీద తప్పనిసరిగా ఏకతాటిమీద నడిపించడానికి సిద్ధపడుతుందని ఆశిస్తాము.

### నర్గీస్ మరణం?

బొంబాయి, అక్టోబరు 10, 1980- ప్రఖ్యాత చలనచిత్రతార, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి నర్గీస్ మృతిచెందారని చెప్పడానికి నోరు రావడంలేదు" అని పూరుకుపోయిన గొంతుతో శాంతాక్రజ్ విమానాశ్రయంలో పత్రికల వారితో

...చెప్పింది ఎవరోకాదు, సాక్షాత్తూ రాజీవ్ కుమార్! ఆ వార్త గాలిలో ప్రయాణించి బొంబాయి అంతా నిమిషాలమీద పాకిపో యింది. సంతాపసందేశాలు, సంతాప సభలకి ఏర్పాట్లూ ప్రారంభమయ్యాయి.

—కొరవ 10 వ పేజీలో

# ఒక్క సంవత్సరంలో నూటయాభై చిత్రాలు-

ఇదివరకటి సినిమారంగంలో సినిమాలు తీసిన అనుభవజ్ఞులు, అవే తమ వృత్తిగా భావించేవారే, నిర్మాతలుగా రంగప్రవేశం చేసేవారు. ఒకసారి కాలు పెట్టినతర్వాత- దివాలాతీస్తేతప్ప- వెనక్కి తిరుగుటనేది లేదు. వారికి సినిమాలే వృత్తి; లోకం. అందుకే ప్రతి నిర్మాతకు మద్రాసులో ఒక ఆఫీసు, విల్సాది గిల్పంది, అంతా పకడ్బందీగా వుండేవారు.

ఇప్పుడొస్తున్నవిర్మాతలున్నారే.వారిలో కొంతమందికి అంతటి ఉపాయముండదు,


—కొరవ 10 వ పేజీలో


# పైరుకు పంచ ప్రాణాలు


## లాభదాయకమైన వ్యవసాయానికి అత్యవసరము -




సమస్త ప్రాణికోటికి శక్తినిచ్చే సూర్యునికాంతి



ప్రతి జీవరాసికి ప్రాణాధారమైన నీరు



రైతు నిరంతర కృషి



అన్నింటికి ఆలవాలమైన భూతలము

చేనుకు చేవ, రైతుకు రొక్కం-

# గ్రోమోర్

coromandel
gromor




సాటిలేని గ్రోమోర్ ఎరువులు

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాదు-500 003.

FDS CFL 806

# విఘ్నేశ్వర పిక్చర్స్



ట్రంకురోడ్డు
(వినాయకసినిమా ఎదురు)

నెల్లూరు - 524001

ఫోన్: 631 పి. పి.

24-10-80 తేది శుక్రవారం ఉదయం 9-00 - 10-00 గంటలమధ్య
ప్రారంభోత్సవం జరుపుకుంటున్న శుభ సమయంలో

## మా హృదయపూర్వక శుభాకాంక్షలు


కృష్ణవేణి పిక్చర్స్
నెల్లూరు జిల్లా హక్కుదారులు
ప్రేమాభిషేకం
జె. జయప్రకాష్ నెల్లూరు.

మునగా సుబ్బారావు
ఎల్. ఐ. సి. ఏజెంటు
స్టోన్‌హవుస్‌పేట - నెల్లూరు.2

జమీలా మహల్
బుచ్చిరెడ్డిపాలెం
నెల్లూరు జిల్లా

భ్రమరాంబ మల్లిఖార్జున
మూవీలాండ్
వెంకటగిరి
నెల్లూరు జిల్లా.

లతా సినీ థియేటర్
కావలి
నెల్లూరు జిల్లా.

రామ్ రాజ్ టాకీస్
కోట
నెల్లూరు జిల్లా

కనకమహల్
నెల్లూరు.

సుందరమహల్ గూడూరు

శ్రీ తిరుమల పిక్చర్ ప్యాలెస్
నాయుడుపేట.

రాయల్ థియేటర్
సూళ్ళూరుపేట.

వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్
పొదిలి

జి. వి. ఆర్.
పిక్చర్ ప్యాలెస్
శింగరాయకొండ

ఎస్. ప్రసాద్ థియేటర్
కొడవలూరు.

త్రివేణి ఫిలింస్
విజయవాడ.

కె. ప్రభాకరరెడ్డి,
ముదివర్తి
నెల్లూరు జిల్లా,
నెల్లూరు జిల్లా హక్కుదారులు
చెయ్యెత్తి జైకొట్టు

ఆంజనేయ పిక్చర్స్
టి. ప్రకాశరావు, యం. శ్రీనివాసులు
నెల్లూరు జిల్లా హక్కుదారులు
కోడళ్ళొస్తున్నారు జాగ్రత్త

రావుల అంకయ్య గౌడ్
రవీంద్ర ఫిలింస్
గూడూరు
నెల్లూరు జిల్లా.

ఫోన్ : 631
శ్రీ ఉమా టింబరు ట్రేడర్సు
సంతపేట - నెల్లూరు

ఎ. సి. విహార్
ట్రంకురోడ్డు - నెల్లూరు ఫోన్ : 811

మహల్ ఏజన్సీస్
ట్రంకురోడ్డు - నెల్లూరు

సునీత ఇండస్ట్రీస్
ట్రంకురోడ్డు - నెల్లూరు

ఫోన్ : 1699
హోటల్ అనురాగ్
నెల్లూరు

రాజా క్లినిక్
ముత్తరాజువారివీధి - నెల్లూరు

బిన్ని ఇంటర్‌నేషనల్
హోటల్ అనురాగ్
నెల్లూరు

ఫోన్ : 66
శ్రీ వినాయక సినిమా
నెల్లూరు

ఫోన్: 2222
సుందర డీలక్స్-
రంగమహల్-
శేషమహల్-
- మేనేజింగ్ పార్టనర్స్ -
ఆనం గోపాలకృష్ణారెడ్డి.

అనురాగ్ ఎంటర్‌ప్రయిజెస్
నెల్లూరు

శ్రీ ఉమాభాస్కర ఫిలింస్
ఎ. సి. విహార్
నెల్లూరు

శ్రీ లక్ష్మిజ్యోతి ఫిలింస్
కాపువీధి - నెల్లూరు
అతి త్వరలో కావేరి ఎ. సి. లో
సర్దార్ పాపారాయుడు
ఎన్. టి. రామారావు, శ్రీదేవి నటించిన వర్ణచిత్రం


Edited Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A P)